# అద్దెకొంప

తాళంతీసి భార్యని ఇంట్లోకి వచ్చాక ప్రేమగా చూస్తూ-"ఎలావుంది ఇల్లు. అద్దెకూడా తక్కువే రాధా" అన్నాడు భానుమూర్తి.

"బాగుంది. చాలా నీట్‌గా వుంది. మీ సెలక్షన్" అన్నది రాధ. అంటూనే వంటగదిలోకి అడుగుపెట్టి ఆగిపోయింది.

"ఇదేమిటీ ఇంత చీకటిగా వుంది. గాలి కూడా రాదేమిటీ-"

"ఎందుకురాదూ ఇంతకిటికీ వుంటేనూ" అంటూ ఆ పెద్ద కిటికీ తెరిచాడు భానుమూర్తి. కిటికీ రెక్కతోపాటు ఓ చెట్టు కొమ్మతాలూకు రెమ్మ లోపలికి వాలింది.

"ఆహా! ఏం చెట్టూ!" అంటూ వంగి బైటకి చూసింది రాధ.

"అబ్బో ములగ చెట్టండీ పెద్దపెద్ద గొంగళి పురుగులు తెల్లవి లోపలికి వచ్చేస్తాయి. కంపరమెత్తిపోతుంది చూడ్డానికి. చెట్టు కాయలు ఇంటావిడకీ పురుగులు మనకీనూ-అందుకే, అద్దె తక్కువ కాబోలు. ఉహూ ఎంతమాత్రం వీల్లేదు. ఇప్పుడే ఇంటావెతో చెప్తా. ఆ దిక్కుమాలిన చెట్టు అక్కడ ఉండటానికి వీల్లేదని."

భానుమూర్తి తెల్లబోయివింటున్నాడు. ఇంతలో రాధ రివ్వున కిందకి ఇంటావె

---

పనిచేస్తాయి. దాన్ని పురాణాలనీ, అనవచ్చు. ఐతే ఈనాడు సైన్సు, విజ్ఞానం, మానవతత్వం బాగ పరిశీలించి మెంటల్ హెల్తు సాధించారు. అంటే ఒక దొంగ, ఒక తాగుబోతు, హంతకుడు, వీళ్ళందరిని చావగొట్టి మార్చడం పైపై మెరుగే అవుతుంది. ఫండమెంటల్‌గా తొలగించడం(మార్చడం) అవసరం. సైక్రియాట్రిస్టులు చేసేపని ఇదే.

ఒక ప్రాణి సహజత్వానికి విరుద్ధంగా ప్రవర్తిస్తే మానసిక వ్యాధి అనుకోవచ్చు. ముదిరిపోకముందు మాటలతో ఈ రోగం కుదర్చడం తేలిక. మందులు లేకుండా మాటలతో సరిచేయడం శాశ్వతమైన రోగ నివారణ. ఇలాంటి సందర్భం వస్తే తమకు తాముగాని, ఇతరులకోసంగాని సైక్రియాటిస్టుని చూడడం చాల మంచిది.

పిల్లల ప్రవర్తనని బాగా గమనిస్తే వాళ్ళు కావాలని కొంత విపరీతంగా ప్రవర్తించడం, అల్లరిచేయడం, పేచీపెట్టడం, బడికెళ్ళనని మొరాయించడం. ఇవన్నీ పెంచే పెద్దల అనాలోచన వలన వచ్చిన దుష్ఫలితం.

మన చదువులు మెదడుకు ఎక్సర్‌సైజు ఇస్తున్నది గానీ ఆలోచనకి సరియైన దారి చూపించడం లేదు.

—హసీనా

దగ్గరకు వెళ్ళనే వెళ్ళింది.

"ఏమండోయ్! ములగచెట్టు తీసేయా ల్సిందే. అద్దె పెంచినాసరే"

"ఏవిటీ? చెట్టు కొట్టేయాలీ! ఇన్ని సంవత్సరాలనుండి ఆ చెట్టు అక్కడే వుంది. అద్దెకు వుండేవాళ్ళు ఉంటూనే వున్నారు. ఇవాళ మీరొచ్చారని చెట్టు కొట్టేయాలా? ఇంకానయం అడుగెట్టి అర గంట కాలేదు. ఇదిగో చెట్టు ముట్టుకో డానికి వీల్లేదు. ఇంకా లగేజీ విప్ప లేదుగా, వెంటనే ఇంకో యిల్లు చూసు కోండి చెట్టూపుట్టాలేని ఇల్లు. అంతేగానీ ఇలా పేచీలు అవీ నాకు గిట్టవమ్మాయ్. ఆ ములక్కాడ రుచిచూస్తే తెలుస్తుంది. ఎంత కండగల కాయో, ఎంత బారూ ఒక్కొక్కటే రూపాయి విలువ. వుంటే వుండండి లేకపోతే పోండి" అనేసి తలుపు మూసేసింది సీతమ్మ గారు.

బిక్క ముఖంతో పైకి వచ్చిన రాధ భర్తమీద విరుచుకుపడింది. "చూశారా ఇల్లు మారాలిట! ఏమనుకుంటోందో ఆవిడ. ఓసారి అద్దెకొచ్చాక లేపడం ఆమె ఇష్టమేనా? తాతలు దిగిరావాలి. కోర్టుకెక్కినా మనమే గెలుస్తాం. ఆ. ఔనా?"

"అవన్నీ ఎందుకు రాధా, సర్దుకు పోదాం. ఇల్లు దొరకడం అంటే మాటలు గాదు బస్తీల్లో. నా మాట విను రాధా"

"అంటే మీ మాట నేను వినడం లేదా. మానాన్ననడిగి స్కూటరు కొని పించానా? వాచీతోపాటు బంగారు గొలుసూ పెట్టించానా లేదా" ఔను రాధా ఈపూటకి రెస్టు తీసుకో, వంట వద్దు. హోటల్నుంచి తెస్తా క్యారియరు. విశ్రాంతిగా కూచుంది రాధ ఈ చెట్టు సంగతి నేను తేలుస్తాలెండి. ముందు భోంచేసివద్దాం పదండి. ఇద్దరూ మళ్ళీ రిక్షాలో హోటల్కి వెళ్ళిపోయారు ఇంటామె కళ్ళ ముందునుంచే.

రోజులు గడుస్తున్నాయి. అడపా దడపా చెట్టు గురించి విసుర్లు సాగుతూనే వున్నాయి. పెద్ద వెదురుగడతో ఆయాస పడుతూ ఇంటామె పటుకూ పటుకూ కాయలు కోయడం తలో రెండు ఇవ్వడం రాధ చూస్తూనే వుంది. మెటి కలు విరుస్తూనే ఏమండోయ్ చెట్లమందు లమ్మే కొట్టుకెళ్ళి యాసిడ్ కొనితెండి. చెట్టు మొదట్లో రాత్రిపూట పోశేద్దాం. నెమ్మది నెమ్మదిగా ఎండిపోయి చచ్చూరుకుంటుంది- అంటున్న రాధకి రెండు ములక్కాడలందించింది పక్క వాటా రమణ బామ్మగారిమ్మన్నారంటూ.

నిజానికి భానుమూర్తికి పప్పుచారులో ములక్కాడలు వేస్తే చాల యిష్టం. అసలు ఇల్లు చూడ్డానికి వచ్చినపుడు అత నికి బాగా నచ్చింది కాయలతో నిండుగా వున్న ఆ ములగచెట్టేను.

ఇంటామెకి పదిమంది లేరు అన్ని కాయలు తినడానికి. అడపాదడపా రెండు ఆమె ఇవ్వనూవచ్చు తాము అడగనూ వచ్చు అనుకున్నాడు అతను మనసులో. వచ్చి రావటంతోటే ఆ చెట్టుమీద భార్య రభస లేవతీయడంతో ఆ ఆశ నశించి పోయింది. నాల్గునెల్ల తర్వాత ఇవ్వాళ ఇంటామె రెండు పెద్దపెద్ద పచ్చని తాజా కాయలు పంపడం చూసి అతని కళ్ళు మెరిసినై. ఏమనుకుందో ఏమో రాధ.

మాట్లాడకుండా ఆ కాయలు తీసుకుంది. వెంటనే ఇంత పప్పు పొయ్యిమీద వేసి వచ్చి కూర్చుంది. పప్పుచారూ, గుమ్మడి వడియాలూను. పెందలకాడే వచ్చేయండి వేడిగా భోంచేద్దురుగాని. ఎంతో తృప్తిగా ఘుమఘుమలాడే పప్పుచారులో ములక్కాడలు నమిలీ నమిలీ తింటూ భార్య వంక చూశాడు. ఆమె యింకా ఇష్టంగా తింటోంది ములక్కాడ ముక్కని.

అలా నాలుగైదు సార్లు పసందైన ములక్కాడలు వండుకుతిన్నారు రకరకాలుగా. ఇంటామె పంపకపోయినా తమ కిటికీలోంచి అందిన ములక్కాడలు కోస్తూనే వుంది రాధకూడా. అంతవరకూ బాగానే సాగింది. మళ్ళీ ఓ రోజు ఇంటికొచ్చేసరికి రాధ తెగవిసుక్కుంటోంది. దిక్కుమాలిన చెట్టు ఛీ.ఛీ. అని వీపు మీదికి చేయిపోనిచ్చి గోక్కుంటూ ఐదంగుళాల గొంగళిపురుగు డాబామీద ఆరేసిన జాకెట్టుమీద షికారు చేసిందన్న మాట! కొంపమునిగింది.

ఏమండీ రేపు మర్చిపోకుండా యాసిడ్ తెండి. ఇక నేను పడలేను.

తెమ్మంటావా? అంత రుచిగల కాయలు—ఊఁ తెస్తాలే అనేశాడు రాధ ఎర్రటి కోపాన్ని భరించలేక.

సన్నగా జల్లు పడుతున్నా ఆఫీసు వదలగానే బైటికి వచ్చి నుంచున్నాడు. భార్య ఏవిటో తెమ్మన్నది గుర్తులేదు. పువ్వులా? పళ్ళా? కాఫీపొడా? ఏవిటోగాని తెమ్మని గట్టిగా చెప్పింది. ఒకసారికాదు నాల్గయిదుసార్లు. ఈ వెధవ వానజోరుతో గుర్తే రావడంలేదు. ఏవిటబ్బా? ఇదనీ అదనీ నాల్గయిదు వస్తువులు కొన్నాడు. ఐనా భార్య చెప్పినదేదీ కాదని అనుమానంగానేవుంది. బడ్డీకొట్లో టీ తాగి మళ్ళీ ఆలోచించాడు. ఆ రెడ్ లేబిల్ బ్రూక్‌బాండ్ టీ విలువైనదే! చక్కెర తక్కువమూలాని చేదుగా విషంలాగా ఉంది-ఆ హాఁ విషం! చెట్టుని చంపే విషం తెమ్మంది భార్య! దెబ్బకి గుర్తొచ్చింది.

గొడుగు లేదు. తలా నడుస్తూనే సిటీ బస్ అందుకున్నాడు భానుమూర్తి. తలుపు తీస్తూనే తెచ్చారా అంది భార్య తడిసిపోయిన భర్తని చూసి. తల వూపాడు భానుమూర్తి.

ఈఁ సంగతి విన్నారూ ఆ ఎదురింటి శెట్టిగారమ్మాయి లేచిపోయింది.-

ఎందుకు? అన్నాడు బట్టలు మార్చబోతూ.

ఎందుకేమిటీ? ఎందుకు లేచిపోతారు? ఆ పీనాసి తండ్రి కట్నం ఇచ్చి పెళ్ళి చేయడు ఎలాగూ. మంచిపని చేసింది. నగలన్నీ వంటిమీద వేసుకుని పేపర్ బోయ్‌తో ఉడాయించింది.

అయ్యో పాపం అన్నాడు పరాగ్గా భానుమూర్తి పేపర్‌బోయ్‌ని తల్చుకుని.

పాపమేమిటండీ వంటెడు నగలు, వాడి జన్మంతా పేపర్లమ్మినా తేలేడు వాడు.

అదికాదు రాధా! ఆ శెట్టిగారు రిపోర్టిస్తాడు. వాడ్ని పోలీసులు పట్టుకుని చావ

గొడ్తారు. ఆ నగలు పోలీసోళ్ళు తినే స్తారు అన్నాడు బాధగా.

ఏంకాదు. ఆ పిల్లకిప్పుడు యిరవై నాలుగేళ్ళు. దానిషం ఏంచేస్తాడు శెట్టి.

ఆ. మీ బట్టల్తోపాటు యాసిడ్ కూడా తడిసిపోయిందో ఏమిటో. వానజోరులో ఓ పెద్ద మెరుపు. పెళ్ళున ఉరిమింది. రాధ హడలిపోయి భర్తని అంటిపెట్టు కుని భయంగా చూసింది.

నవ్వాడు భానుమూర్తి, ఇంతేనా అన్నట్లు

భయంగా వుందండీ, తుఫాను కాదు కదా.

కాకపోవడమేం. తుఫానే. వాయు గుండంట. విశాఖరేవు నుండి కాకినాడ వేపు సాగుతోంది వందమైళ్ళ వేగంతో- రాధ కళ్ళలో నీళ్ళు.

ఎలాగండి. కరెంటు పోతేనో.

ఉండు కిర్సనాయిల్ లైటు వెలిగిస్తా. అలమరలో బేట్రీలైటు బాగానే వుంది నిన్న వెలిగించి చూశాను.

మళ్ళీ బైట ఫెళఫెళ ఉరుములు. కరెంటు పోనేపోయింది. తడుముకుంటూ ఏదో ఇంత తిన్నారు. ఎలాగో పక్కలో పడి నిద్రలోకి జారుకున్నారువానహోరు. ఉరుములు, మెరుపులు. తలుపులు గెడవేసినా కొట్టుకుంటున్నాయి. నిద్రలో కూడా ఉలికిపడుతోంది రాధ భర్తని కౌగలించుకుని పడుకుని. తెల్లగా తెల్లవారి పోయింది. ఏమీ ఎరగనట్లు వాన వెలిసి సన్నని నీరెండ సంగనాసిలా మెరిసింది. భానుమూర్తి లేవడంతో రాధకూడా లేచింది. భయంగా కిటికీ తీసి చూసింది. అరే అక్కడ చెట్టు లేదే!

ఏమండీ చెట్టు ములగచెట్టు అరే వంగి చూసిన రాధ తెల్లబోయింది. అడ్డుగా విరిగిపడిన ములగచెట్టు ఆ కొమ్మల మధ్య బాధపడుతూ నిలబడ్డ ఇంటామె!

ఉండండి పిన్నిగారూ! రాధ రివ్వున కిందికి పరిగెత్తింది. పిన్నిగార్ని చుట్టేసు కుని బాధపడకండి ఈ ముదురుకొమ్మల్ని నాటుదాం చప్పున పెరిగేట్టు చేద్దాం. ఈసారి ఎంత గాలివాన వచ్చినా విరగ కుండా ఓ పెద్ద బొంగుకి కట్టేద్దాం తీగ లతో అంటోంది. వెనకాలే వచ్చిన భాను మూర్తి నమ్మలేనట్లు చూస్తూ నిలబడ్డాడు భార్యనీ, ఇంటామెని, విరిగి పడివున్న గుమ్మటంలాంటి ములగచెట్టునీ.

ఏమండీ! ఈ కొమ్మలన్నీ సర్దేయండి. పిన్నిగారూ నే చెప్తున్నాగా. ఈ చెట్టు నెలలో చిగురుపట్టి వువ్వులేస్తుంది. నేను కుదురు తవ్వి నీళ్ళు పోస్తాను. సరేనా? రండిమరి. ఈ పూట ఈ ములక్కాడల పులుసు నేను వండుతా. రండి పిన్ని గారూ లోపలికి.

పిన్నిగారు రాధతోబాటు లోపలికి వచ్చేసారు విచారంగా విరిగిన రెండు కొమ్మల్ని చేత్తో తడుముతూ.

రాధ చకచకా వంట మొదలెట్టింది ములక్కాడలు తరుగుతూ! తుఫాను వెలిసింది. అద్దెకొంప చెట్టులేక బోసి పోయింది. వంటిల్లంతా వెల్తురుగావుంది. చుర్రున ఎండ లోపలకొచ్చింది.